నేటి దినపత్రిక
17 వసంతంలోకి
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
12 శుక్రవారం, జులై 2024 పేజీలు: 08

# సహజవాయువు నిక్షేపాల కోసం జల్లెడ పడుతున్న ఓఎన్‌జిసి

## మళ్లీ మొదలైన టుడి సర్వే



రాజుపాళెం,మేజర్ న్యూస్: ఈ ప్రాంతంలో భూమిలో దాగి ఉన్న సహజ వాయువు,క్రూడ్ ఆయిల్,ఇంధనం వంటి నిక్షేపాలను వెలికి తీసేందుకు గురువారం కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆయిల్ న్యాచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓ.ఎన్.జి.సి) మళ్లీ టు డి సర్వే మొదలుపెట్టింది మండల కేంద్రమైన రాజుపాళెం, ఏరవపాలెం గ్రామ పొలంలో ముమ్మరంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన వాహనం రిగ్గు సహాయంతో బోర్లు వేసి ప్రత్యేక సెన్సార్ల ద్వారా ముమ్మర సర్వే చేస్తున్నారు. గత ఏడాది 2023 వేసవి కాలంలో పుణ్యక్షేత్రమైన వెల్లాల కేంద్రంగా త్రీ డి సర్వే నిర్వహించారు. ఆ తర్వాత మళ్లీ సహజవాయువు నిక్షేపాల కోసం ఓ ఎన్ జి సి సర్వే బృందం రంగంలోకి దిగి పొలాల్లో రిగ్గులు వేస్తుండడంతో మళ్లీ ప్రజల్లో ఈ సహజవాయువు నిక్షేపాలపై ఆసక్తి నెలకొంది ఈ సర్వే రిపోర్ట్ లను డెహ్రాడూన్ కు పంపించిన తర్వాత ఈ ప్రాంత సహజవాయువునిక్షేపాలు పై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# ఎంపీ సీఎం రమేష్ రాక

### అనకాపల్లి ఎం.పి.గా గెలుపు
### తొలిగా సొంత గ్రామం పోట్లదుర్తికి రాక
### విమానాశ్రయం నుంచి ర్యాలీగా గ్రామానికి



కడప బ్యూరో మేజర్ న్యూస్ : 2024 లోక్‌సభ సభ్యునిగా కూటమి అభ్యర్థి అనకాపల్లి లోక్‌సభ స్థానానికి 296, 530 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన చింత కుంట మునిస్వామి రమేష్ నాయుడు శుక్రవారం మండలంలోని పోట్లదుర్తికి రానున్నారు. రమేష్ నాయుడు 1985లో తెలుగుదేశం పార్టీలో చేరి తన రాజకీయాన్ని ప్రారంభించిన ఆయన పార్టీలో వివిధ హోదాలలో పనిచేసే చిత్తూరు జిల్లా ప్రచార కార్యదర్శిగా, ఎన్నికల పర్యవేక్షణ కమిటీ సభ్యునిగా వివిధ హోదాలలో పనిచేశారు. 1989 జరిగిన ఎన్నికలలో కుప్పం నియోజకవర్గ ఇన్చార్జిగా, 2012 సంవత్సరంలో రాజ్యసభ సభ్యునిగా నామినేట్ అయ్యాడు. ఆయన ఉత్తమ పార్లమెంటేరియన్ గా ఎన్నికయ్యారు. 2015లో రియల్ ఎస్టేట్ (నియంత్రణ మరియు అభివృద్ధి), బిల్లుపై రాజ్యసభ ఎంపిక సభ్యునిగా, 2016లో రాజ్యాంగ (123వ సవరణ) బిల్లుపై రాజ్యసభునిగా, 2017 మోటార్ వాహనాల ( సవరణ) బిల్లుపై రాజ్యసభ సెలెక్ట్ సభ్యునిగా ఉన్నారు. 2014లో తెలుగుదేశం పార్టీ తరఫున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి రాజ్య సభ్యునిగా ఎన్నికయ్యారు. 2018లో రెండవసారి రాజ్యసభ సభ్యునిగా ఎన్నికయ్యాడు. సీఎం రమేష్ 2019 జూన్ 20న సుజనా చౌదరి, టీజీ వెంకటేష్, గరికపాటి మోహనరావులతో కలిసి ఢిల్లీలోని భారతీయ జనతా పార్టీ కేంద్ర కార్యాలయంలో బిజెపిలో వర్కింగ్ ప్రెసిడెంట్ జేపీ నడ్డా సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. అనకాపల్లి లోక్ సభ స్థానం నుంచి భారీ మెజారిటీతో గెలిచి తన సొంత గ్రామమైన ఎర్రగుంట్ల మండలంలోని పోట్లదుర్తి గ్రామానికి శుక్రవారం చేరుకొని స్థానిక నాయకులు ప్రజలతో చర్చించునట్లు తెలుస్తుంది.

# శభాష్ పంతగాని

### నిన్న పరిశీలన- నేడు పరిష్కారం..
### సమస్యలపై చంద్రన్న బాటలో నరసింహ ప్రసాద్..
### సొంత ఖర్చులతో బాలుర వసతి గృహంలో చర్యలు..



ఎక్కడైనా సమస్య ఉంటే ఆ సమస్యను అధికారులకు తెలియజేసి ప్రభుత్వం ద్వారా ఏదో ఒక విధంగా సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తే ఆహా ఓహో అంటాం. మరి నిన్న సమస్యను గుర్తించి నేడు పరిష్కరిస్తే మరి అతనిని ఏమనాలి శభాష్ అనే అనాలి. అలాంటి శభాష్ అని పదానికి అసలైన అర్థంగా టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ నిలుస్తారు.

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: పంతగాని నరసింహ ప్రసాద్ ఈ పేరు రైల్వే కోడూరు నియోజకవర్గం లో నే కాకుండా రాష్ట్రం అంతా సుపరిచితం. రాజకీయ నాయకుడిగానే కాకుండా సమస్య పై ఆయన చూపే పరిష్కారం మార్గం నచ్చి ఆయనకు అనేక మంది అప్పులుగా మారారు.బుధవారం రైల్వే కోడూరు లోని బాలుర వసతి గృహం పరిశీలించిన ఆయన వసతి గృహంలో ఉన్న సదుపాయాలు, పిల్లలు ఉంటున్న గదులు, వంట గదులు, పరిసరాలను పరిశీలించారు. అలాగే విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని, ఎలా చదువుతున్నారు అడిగి తెలుసుకున్నారు. ఇదే సమయంలో హాస్టల్ పరిసరాలలో ప్రమాదకరంగా ఉన్న సెప్టిక్ ట్యాంకు ను, పిల్లలు దోమల బారిన పడే అవకాశం ఉన్న కిటికీలను పరిశీలించి వెంటనే సదరు వార్డెన్‌తో మాట్లాడారు. అయితే నిధులు సరిపోవటం లేదని జవాబుతో తానే సొంతంగా ఖర్చు చేసి గురువారం కిటికీలకు దోమల మెష్ లు, అలాగే సెప్టిక్ ట్యాంక్‌ను పూర్తిగా క్లీన్ చేయించారు. మరి బుధవారం సమస్యను గుర్తించి గురువారం పరిష్కరించడం పట్ల పంతగాని నరసింహ ప్రసాద్ కు పలు వురు ప్రశంసలు కురిపించారు. సమస్య ను తెలుసుకొని చేస్తాం చూస్తాం ఉన్నతాధికారులకు తెలియజేస్తాం 6లో

# ఉచిత ఇసుక పాలసీని పారదర్శకంగా అమలు చేయాలి : కలెక్టర్



రాయచోటి, మేజర్‌న్యూస్: జిల్లాలో ఉచిత ఇసుక పాలసీని పారదర్శకంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాయచోటి కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సభ్యులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్ని ఇసుక స్టాక్ పాయింట్లు ఉన్నాయి, ఎంత ఇసుక లభ్యత ఉంది, నూతన ఇసుక విధానం ఏమిటి, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఏమేం చర్యలు తీసుకున్నారని అధికారులను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఏడు ఇసుక డిపోలు ఉన్నాయని... కానీ అందులో జీరో శాతం ఇసుక ఉందని మైనింగ్ శాఖ ఏడి వివరించారు. ప్రస్తుతం జూలై నుంచి సెప్టెంబర్ వరకు మాన్ సూన్ కాలంలో రివర్లలో మైనింగ్ చేయరాదని ప్రభుత్వం సూచించింది అన్నారు. కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ నూతన ఇసుక విధానం అమలుపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వానికి ఎటువంటి లాభాపేక్ష లేకుండా కేవలం నిర్వహణ చార్జీలు వసూలుతో వినియోగదారులకు డిపోల ద్వారా ఇసుకను సరఫరా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ పేర్కొన్నారు.

# పోలీసులకే వార్నింగ్ ఇవ్వడమేంటి..?

### పోలీసుస్టేషన్ లోనే తొడలుగొట్టి,మీసాలు దువ్వడమా?
### రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కరుణాకర్ యాదవ్

ప్రొద్దుటూరు క్రైమ్ మేజర్ న్యూస్ స్థానిక పోలీసులకు రక్షణ కరువైందా?మరి సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి..? ప్రజలకు రక్షణ ఎవరు, బెదిరించిన వారిపై పోలీసులు ఎందుకు ఫిర్యాదు చేయలేదు? చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్న అధికారులు. వివరాల్లోకి వెళితే... పోలీస్ స్టేషన్ కు పంచాయతీ విషయం లో పెద్ద మనిషిగా ఎవరైనా రావచ్చు కానీ పోలీసులు పెద్ద మనిషికి రాచ మర్యాదలు కల్పించాలని చట్టం లో ఎక్కడ లేదు. ప్రొద్దుటూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు ఓ పంచాయతీ విషయం లో మాజీ కౌన్సిలర్ జయ లింగారెడ్డి, టీడీపీ నాయకుడికి పోలీసులు రాచ మర్యాదలు కల్పించలేదని ఆయన ఆగ్రహం చెందుతూ,పరుష పద జాలంతో పోలీసులను అమర్యాదగా మాట్లాడటం, పోలీసులపై తొడలు కొట్టి, మీసం దువ్వడాన్ని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కరుణాకర్ యాదవ్ మరియు సంస్థ సభ్యులు ఖండిస్తున్నాము.అధికార పార్టీ నాయకులను అధికారులు ప్రత్యేకంగా గుర్తించాలని చట్టంలో ఎక్కడ లేదని ఆయన తెలిపారు.చట్టం ముందు అందరూ సమానమే అని రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్14 చెపుతుంది.అంతే కానీ పేద, బడుగు, బలహీన వర్గాలకు ఒక న్యాయం అధికార పార్టీ నాయకులకు ఒక న్యాయం ఎక్కడ ఉందని ఆయన తెలిపారు.రెడ్ కార్పెట్ స్థాయిలో రాచ మర్యాదలు ఇవ్వకుంటే పోలీసులను బదిలీ చేయిస్తానంటూ బెదిరింపులకు పాల్పడి,వారి విధులకు ఆటంకం కలిగించడం చట్ట రీత్యా నేరమన్నారు.ప్రజలకు ఎంతో రక్షణగా ఉంటున్న పోలీసులపై పోలీసు స్టేషన్ లో సవాల్ విసిరి,తొడలు కొట్టి, మీసం తిప్పితే పోలీసులకే రక్షణ లేకుంటే, సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పోలీసులు అతనిపై ఎందుకు 8లో

# యంపీజే శాఖ నూతన కమిటీ ఏర్పాటు

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం



ప్రొద్దుటరు మేజర్ న్యూస్ స్థానిక పట్టణంలోని జిన్నా రోడ్డు లో ఉన్న స్థానిక యంపీజే కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం యంపీజే సుప్రీం కౌన్సిల్ మెంబెర్ హుస్సేన్ అహ్మద్ ఆధ్వర్యంలో పట్టణ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిని న్యాయం కొరకు పాటుపడెందుకు యంపీజే స్థాపించబడిందని, యంపీజే ఆశయాల కోసం కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలని అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేరవేసే వారధిగా ఎంపీజే పనిచేస్తుందని వివరించారు. బడుగు, బలహీన, పీడితు లకు అండగా ఉంటూ అందరి హక్కులను కాపాడే విధంగా ఎంపీజే పని చేస్తుందని కార్యకర్త లందరూ ముందుండి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. తదనంతరం ఎంపీజే పట్టణ శాఖ నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. పట్టణ అధ్యక్షుడిగా షేక్ హుస్సేన్ బాష, ప్రధాన కార్యదర్శిగా షేక్ మొహమ్మద్ రఫీఖ్, కోశాధికారిగా ఇస్మాయిల్, ఉపాధ్యక్షుడు మొహమ్మద్ నజీర్, సహాయ కార్యదర్శి అబ్దుల్ గని, మీడియా కార్యదర్శి అస్లాం, సయ్యద్, ఇబ్రహీం, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ కడప జిల్లా అధ్యక్షులు జాకీర్ ఉమ్రి, జమాఅతేఇస్లామి హింద్ పట్టణ అధ్యక్షుడు షఫీ ఉల్లా యంపీజే కార్యకర్తలు పాల్గొన్నారు.

# కామనూరు పీహెచ్‌సీ పరిధిలో ప్రపంచ జనాభా దినోత్సవం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక మండలంలోని కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ .శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా కామనూరు గోపవరం సోములవారిపల్లె సచివాలయాల పురవీధులలో అవగాహన ర్యాలీలు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఈ సంవత్సరం దీమ్ తల్లి, బిడ్డ శ్రేయస్సు కోసం సరైన సమయంలో గర్భదారణ, బిడ్డ కు బిడ్డకు మధ్య అంతరం అన్నారు. కుటుంబ సంతోషం శ్రేయస్సు కోసం కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటిద్దామని ప్రతిజ్ఞ చేశారు. ర్యాలీలలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం మెడికల్ ఆఫీసర్ డా నాగార్జున డీ.పీ.యం.ఓ శ్రీను సబ్‌యూనిట్ అధికారి శ్రీను సీహెచ్ఓ క్రిష్ణమ్మ సూపర్ వైజర్స్ బి.ఏ.వర ప్రసాద్ చంద్రకళ ఫార్మసిస్టు శ్రీధర్ సీనియర్ అసిస్టంట్ మధు స్టాఫ్ నర్సు లక్షణ స్వామి యల్.టీ ప్రసాద్ ఆరోగ్య కార్యకర్తలు సుబ్బయ్య శ్రీను చంద్ర లక్ష్మణ్ హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్ల సీహెచ్ఓలు నిర్మల శిరీష గంగ తులసి నీనా నరసింహ ఆరోగ్య కార్యకర్తలు నాగ సుహాసిని మేరీ అరుణ దీప్తి ఉమారాణి గాయత్రి ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుకతో నిర్మాణరంగం ప్రగతిబాట



ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు మండల కేంద్రంలో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తంబళ్లపల్లె నియోజకవర్గ ఇంచార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి సూచనలతో దాసరిపల్లి నారాయణ రెడ్డి, మండల కన్వీనర్ పాలగిరి సిద్ద ఆధ్వర్యంలో ఉచిత ఇసుక పాలసీకి స్వాగతం పలుకుతూ పెట్రోల్ బంక్ నుంచి మూడు రోడ్లు కూడలి వరకు ఇసుక ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాలగిరి సిద్ధ మాట్లాడుతూ.. పేదల, సామాన్యుల సొంత ఇంటికల నెరవేర్చే విధంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఇది పేదల ప్రభుత్వం అనడానికి ఒక నిదర్శనమని అన్నారు.కార్యక్రమంలో కేవి రమణ,చెన్న కృష్ణ, కేశవులు, జనసేన సుదర్శన్, శ్రీనివాసులు రెడ్డి, పాల రామ చంద్ర, నాగేంద్ర, లక్ష్మి నారాయణ, సోమశేఖర, గాండ్లరెడ్డప్ప, ప్రతాప్ నాయుడు, గౌతమ్, రియాజ్, సిద్ధయ్య, రామమూర్తి, రమేష్‌నాయుడు, కుళ్ళాయప్ప నాయుడు, రమణ, రామకృష్ణ, ప్రతాప్, శీవన్న, రవి, శీన, రమణ, బి శ్రీనివాసులు, ఉమాశంకర్, రమణారెడ్డి, ఆంజనేయులు, రామాంజులు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక 4లేబర్ కోడ్లను రద్దు చేయాలి



బద్వేలు మేజర్ న్యూస్: బుధవారం కార్మిక వ్యతిరేక 4నల్ల చట్టాలను రద్దు చేసి,స్కీమ్ వర్కర్ల కు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికు లను రెగ్యులరైజ్ చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమలను పరిరక్షించాలని, అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటీయు అఖిలభారత పిలుపులో భాగంగా బద్వేలు రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం వద్ద సిఐటీయు బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీఓకు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటీయు పట్టణ నాయ కులు కె.శివకుమార్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక 4 నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో ఉన్న ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటీకరించడం వారి చేతగానితనానికి నిదర్శన మని, రాష్ట్రంలో కాంట్రాక్టు- ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించి వారిని రెగ్యులరైజ్ చేయాలని, కేంద్ర ప్రభుత్వ స్కీముల్లో పని చేస్తున్న స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని అన్నారు. కార్యక్రమంలో సిఐటీయు పట్టణ నాయకులు డి.హరి, ఆంజనేయులు, సుబ్బరాయుడు,హుస్సేనమ్మ, సుభాషిని, అనంతమ్మ, రత్తమ్మ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని,పట్టణ అధ్యక్షులు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# ధోబీ ఘాట్ స్థల పరిశీలన



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ : తంబళ్లపల్లె మండలంలోని చిన్నేరు సమీ పంలో ప్రభుత్వ భూముల ధోబీ ఘాట్ ఏర్పాటుకు స్థల పరిశీలన జరిగింది. గురువారం తంబళ్లపల్లె నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షుడు రెడ్డప్ప, మండల అధ్యక్షుడు నాగరాజు తోపాటు రజకులు దోబీ ఘాట్‌కు స్థలం ఏర్పాటు చేయాలని తాసిల్దారు బ్రహ్మయ్యకు వినతిపత్రం అందజేశారు. ఆయన వెంటనే స్పందించి తంబళ్లపల్లెకు సమీపంలోని చిన్నేరు వద్ద గల ప్రభుత్వ భూములను పరిశీలించాలని వీఆర్వో రమణను ఆదేశించారు. ఆయన చిన్నేరు సమీపంలోని ప్రభుత్వ భూమిని పరిశీలించి భూమికి సంబం ధించిన నివేదికలను సిద్ధం చేసి తాసిల్దార్‌కు తెలియజేస్తానని చెప్పారు. మండల కేంద్రంలో సుమారు 70 కుటుంబాలకు పైగా రజకులు ధోబిఘాట్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య పరిష్కారానికి అధికా రులు సహకరించాలని ఆ సంఘ నాయకులు రెడ్డప్ప, నాగరాజు విలేకరులకు తెలిపారు.

# హెల్మెట్ ధరించి ప్రమాదాలను నివారించండి




కడప లీగల్ మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి సూచనల మేరకు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు జి. శ్రీదేవి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కె ప్రత్యూష కుమారి సూచనల మేరకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయ వాదులచే "ద్విచక్ర వాహనాలు, పిలియన్రైడర్లు, వినియోగదారులు రక్షిత తలపాగా (హెల్మెట్) ఉపయోగించ డంపై హైకోర్టు డబ్ల్యూపి పిల్ నంబర్:116/20 24లో ఆదేశాలు జారీ అంశాల అవగాహన కోసం నగరంలోని ప్రభుత్వ జూని యర్ బాలికల కళాశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు ఈ సదస్సులో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల మనోహర్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సూర్యరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ షకీలా బేగం గోవింద్ రెడ్డి, కళాశాల సీనియర్ అధ్యా పకులు రమణయ్య సుబ్రహ్మణ్యం అధ్యాపకులు, పారా లీగల్ వాలంటీర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు

# నేడు స్వగ్రామానికి ఎంపీ సి.ఎం. రమేష్ నాయుడు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ : అనకాపల్లి బిజెపి ఎంపీ సి.ఎం.రమేష్ నాయుడు శుక్రవారం ఆయన స్వగ్రామం పోట్లదుర్తికి విచ్చేస్తున్నారని ఆయన సోదరుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సి.ఎం. సురేష్ నాయుడు పేర్కొన్నారు . గురువారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని పిఎన్ఆర్ కాంప్లెక్స్ నందు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఎంపి రమేష్ నాయుడు నేడు స్వగ్రామానికి గెలుపొందిన తర్వాత మొదటి సరిగా విచ్చేస్తున్నారని తెలిపారు. ఉదయం 9.30 గంటలకు కడప ఎయిర్ పోర్ట్ కు చేరుకుంటారని, అక్కడ పాత కడపలో ఉన్న వెంకటేశ్వర స్వామి దర్శనం అనంతరం, ప్రముఖ దర్గా దర్శనం, అక్కడ నుండి నేరుగా చెన్నూరు, ఖాజీ పేట, మైదుకూరు, చాపాడు మీదుగా ర్యాలీగా ప్రొద్దుటూరు చేరుకుంటారని, అనంతరం మైదుకూరు రోడ్డు, శివాలయం సర్కిల్, రాజీవ్ సర్కిల్, టిబి రోడ్డు, గాంధీ రోడ్డు మీదుగా స్వగ్రామం పోట్లదుర్తికి చేరుకుంటారని వివరించారు. టిడిపి రాష్ట్ర నాయకులు వి.ఎస్. ముక్తియార్ మాట్లాడుతూ రాయలసీమ పారిశ్రామికీకరణ కోసం ఆయన ఎంతగానో కృషి చేశారని, నేటి ఆయన ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇ.వి. సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్ మురళీధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ 3వ వార్డు ఇంచార్జ్ రామాంజనేయులరెడ్డి, నల్లబోతుల నాగరాజు, ఖలీల్ పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా వుంచాలి

## మున్సిపల్ కమిషనర్ సూర్యసాయిప్రవీణ్‌చంద్



కడప మేజర్ న్యూస్ : కడప మున్సిపల్ కమిషనర్ జి.సూర్య సాయి ప్రవీణ్ చంద్ ఈ రోజు మార్నింగ్ విజిట్‌లో భాగంగా భగత్‌సింగ్ పార్కు వగ్గర వున్న క్లాప్ ఆటో పార్కింగ్ ఏరియా, ఈట్ స్ట్రీట్, భగత్ సింగ్ పార్క్ మరియు 50,48వ డివిజన్‌కి సంబంధించి శానిటేషన్ విధులను శానిటేషన్ విభాగ అధికారులతో కలసి పరిశీలించారు. క్లాప్ ఆటో పార్కింగ్ ఏరియా, భగత్ సింగ్ పార్క్ దగ్గర ఉన్నటువంటి క్లాప్ ఆటో పార్కింగ్ ఏరియాను కమీషనర్ తనిఖీ చేశారు. పార్కింగ్ ఏరియా మొత్తాన్ని శుభ్రంగా ఉంచుకునే విధంగా శానిటేషన్ విభాగ అధికారులను ఆదేశించారు. ప్రతి క్లాప్ ఆటో సమయానికి తమ వార్డుకు చేరుకునే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి క్లాప్ ఆటోకు ఎలక్ట్రానిక్ వేస్ట్, బయోమెడికల్ వేస్ట్ బిన్స్ ఏర్పాటు చేసుకోవాలని శానిటేషన్ విభాగ అధికారులను ఆదేశించారు. అనంతరం కమిషనర్ 50వ డివిజన్‌కి సంబంధించి పాలేంపల్లె వద్ద ఉన్న గార్బేజ్ పాయింట్స్ తీయించాలని శానిటేషన్ విభాగ అధికారులను ఆదేశిం చారు. అనంతరం అక్కడి ప్రజలతో మాట్లాడిన కమిషనర్ వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వార్డుకు సంబంధించిన ప్రతి డ్రైనేజీ లో సిల్ట్ తీయించవలసిందిగా చేయ వల సిందిగా ఆదేశించారు. ప్రతి సెక్రటరీ యూనిఫామ్, ఐడికార్డ్, క్లీన్ కడప లోగో చర్యలు తప్పవని ఆదేశించారు.

**JAMMALAMADUGU NAGAR PANCHAYAT**

**'e' Procurement Tender Notice No. 11/2024-24/C&DMA/E1, Dt: 11.07.2024**

| |
|---|
| **C&DMA Grant - 1 Work - Rs. 4.00 Lakhs** |
| Bid Document Downloading Start Time12.07.2024 @ 10.00 AM. |
| Bid document downloading end date: 19.07.2024 @ 3.00 PM. |
| Last date / Time of receipt of Tender: 19.07.2024 @ 3.30 PM. |
| Price Bid opening dated: 19.07.2024 @ 4.00 PM. |

**Contact:** Further details can be seen @ 'e' Procurement market place @ https://www.tender.apeprocurement.gov.in, Deputy Executive Engineer, Contact No. 7207439643

Municipal Commissioner, Nagar Panchayat, Jammalamadugu.

**Muncipal Commissioner,**
Nagara Panchayat, Jammalamadugu

# అధికజనాభా అనార్థలకు మూలం

## జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి కె.నాగరాజు



కడప మేజర్‌న్యూస్ : ఈ రోజు ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి కె.నాగరాజు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ కార్యాలయం నుండి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయం వరకు 'తల్లి మరియు బిడ్డ శ్రేయస్సు కోసం సరైన సమయంలో గర్భదారణ, బిడ్డకు బిడ్డకు మధ్య అంతరం' కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటిద్దాం-నూతన అధ్యాయానికి నాంది పలుకుదాం', అధిక జనాభా-అనేక అనర్థాలకు మూలం' అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అలాగే డిఎంహెచ్‌వో కార్యాలయం వద్ద మానవహారంగా నిలబడి కుటుంబసంతోషం, సమాజశ్రేయస్సు కోసం కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటిస్తామన్నారు. అనంతరం కాన్ఫరెన్స్ హాలు నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి కె.నాగరాజు మాట్లాడుతూ జూన్ 1వ తేదీ నుండి జులై 24వ తేదీ వరకు ఈ కార్యక్రమం మూడు దశలుగా నిర్వహించబడు తుందన్నారు. మొదటి దశ జూన్ 1 నుండి 20వరకు, రెండవ దశ జూన్ 27 నుండి జులై 10 వరకు, మూడవ దశ జులై 11 నుండి 24 జులై వరకు ఉంటుందన్నారు. సమావేశానికి డిఐఓ డా॥ఉమా మహేశ్వరకుమార్, డిఎల్‌టీఈఓ డాక్టర్ రవిబాబు, రిటైర్డ్ హెచ్‌ఈవో గుణశేఖర్, స్టెప్ మేనేజర్ సుబ్బారావు, సిహెచ్‌వో పుల్లయ్య, డిఎంఓ మనో రమ, డెమో సిబ్బంది, ఎస్ఓ సిబ్బంది, మలేరియా సిబ్బంది, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు, గీతాంజలి, ఇందిరా ప్రియదర్శిని, వాణి, ఫాతిమా నర్సింగ్ కాలేజీ విద్యార్థినులు హాజరయ్యారు.

# ప్రపంచ జనాభా దినోత్సవం



ఖాజీపేట మేజర్ న్యూస్ తల్లి, బిడ్డ కోసం సరైన సమయంలో గర్భ ధారణ మధ్య అనంతరం గర్భ ధారణ కు బిడ్డకు బిడ్డకు కుటుంబ ప్రణాళిక అనేది అభివృద్ధి చెందిన భారత దేశానికి కొత్త గుర్తింపు దంపతులకు గర్వ కారణం అని వివరించారు. అధిక జనాభా వల్ల నాణ్యమైన వైద్యం విద్య ఆరోగ్యం, సరియైనా గృహ వసతి పౌష్టిహారం అందరికి అందు బాటులో ఉండవని, ప్రకృతి వనరులు కూడ త్వరలో అంతరించిపోయే అవకాశం ఉందని వివారిచారు. తరువాతసమావేశానికి హజరైన వారందరు చేత ప్రతిజ్ఞ చేయించారు. అనం తరం కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రామ ప్రధాన వీధుల్లోర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఖాజీ పేట స్టాఫ్‌నర్స్. సుప్రజ, ఫార్మసీ ఆఫీసర్. వి. కేశవయ్య, ల్యాబ్ టెక్నీషియన్. దుర్గ ప్రసాద్ ఆశ నోడల్ ఆఫీసర్. ఈ. అరుణ కుమారిసూపర్ విసర్స్ ఏ. శోభన్ బాబు, బి. కృష్ణప్రియ, హెల్త్ అసిస్టట్, బి. సంతమ్మ, బి. సుజాత జి. ఇందిరమ్మ డి. వెంకటేశ్వర్లు, విజయభాస్కర్, డి. కృష్ణమోహన్, మహిత, శిరీష, మెహరు నిషా, ఆశలు, నూరజహాన్, ఆరోగ్య మేరీ, గంగ భవాని, కశిరత్నమ్మ. అంగనవాడి సిబ్బంది పాల్గొన్నారు.

# డయేరియా రోగులను పరామర్శించిన రెడ్యం



ఖాజీపేట మేజర్‌న్యూస్ మండలంలోని మిడుతూరు ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న డయేరియా రోగులను వైసిపీ నేత, ఏపీ ఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి పరా మర్శించారు. మిడుతూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుమన్ డాక్టర్ అర్చనలతో చర్చించి మెరుగైన వైద్య సేవలు అందించాలని రెడ్యం కోరారు. గురువారం ఆయన జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.నాగరాజుతో ఫోన్ ద్వారా చర్చించారు. ఇంటింటా వెళ్లి సర్వే నిర్వహించాలని, 24 గంటలు వైద్యశాల తెరిచే ఉంచాలని, 24 గంటలు డాక్టర్లను, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, గ్రామంలో బ్లీచింగ్ చల్లించాలని, డయేరియా రావడానికి కారణాలను కనుక్కొని నివారణకు చర్యలు చేపట్టాలని చర్చల సందర్భంగా అధికారుల దృష్టికి రెడ్యం తెచ్చారు. డయేరియాతో చనిపోయినట్లు భావిస్తున్న బయనపల్లి సునీల్ (19) మృతదేహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పారు. 8వ తేదీ నుండి ఇప్పటివరకు మిడుతూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 29 మంది డయేరియా కారణంగా చేరారని 27 మంది డిస్చార్జ్ అయ్యారని మెడికల్ ఆఫీ సర్ డాక్టర్ సుమన్ దృష్టికి తెచ్చారు.

# 27న అనంతపురంలో రాయలసీమ పొలికేక

## తరలి రావాలని డాక్టర్ కుంచం పిలుపు



కడప మేజర్ న్యూస్ : రాయలసీమ ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణ త్యాగాని కైనా సిద్ధమేనని రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. ఆ మేరకు ఈనెల 27వ తేదీన అనంతపురం నగరంలో రాయలసీమ పొలికేక క్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు ఆయన వెల్లడించారు. ఎంతో ప్రాధాన్యత గల ఈ సమావేశానికి రాయలసీమ వ్యాప్తంగా ప్రజలు తండోపతం డాలుగా తరలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ ప్రత్యేక రాష్ట్రం కోసం తాను దశాబ్దాల తరబడి ఉద్యమాలు చేస్తూనే ఉన్నానన్నారు. 2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను అశాస్త్రీ యంగా విభజించారన్నారు. అప్పటి యుపిఏ ప్రభు త్వం, బిజెపి నాయకుల అసమర్థత వల్ల రాష్ట్రం రెండు ముక్కలైం దన్నారు. ఆ రోజే రాష్ట్రాన్ని మూడు ముక్కలుగా చేసి ఉంటే బాగుండేదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుత పాలకులు రాజ ధానిని విజయవాడనే ఖరారు చేస్తుంటే మన నాయకులు నోరు మెదక పోవడం దారుణమన్నారు. ప్రస్తుత పరిస్థితులలో సీమ నాయకులు గళం విప్పకపోతే చరిత్ర హీనులుగా మిగిలి పోతారన్నారు. నాటి రాయలేలిన రత నాల నేడు రాళ్ల సీమగా మారుతుంటే పోతోందన్నారు. కృష్ణ తుంగభద్ర,పెన్నా నదుల అనుసంధానంతో 36 లక్షల ఎకరాల భూమిని వ్యవ సాయ యోగ్యంగా మార్చుకోవడానికి అప్పటి బ్రిటిష్ ఇంజనీర్ సర్ మెకం జీ 1890-1900 మధ్యకాలంలో చేసిన రూపకల్పన ఇంతవరకు ఆచరణకు నోచుకోలేదన్నారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో 1951 లో కృష్ణ - పెన్నా ప్రాజెక్ట్ ప్లానింగ్ కమిషన్ ఆమోదం పొందిందన్నారు. కర్నూలు కు 2.5 లక్షల ఎకరాలు, కడపకు 4లక్షల ఎకరాలు, చిత్తూరుకు 70 వేల ఎకరాలు, వెంగల్ పట్టు ప్రాంతానికి 10 లక్షల ఎకరాలకు నీరు అందించేలా రూపొందించా రన్నారు. 1937 శ్రీబాగ్ వడంబడిక ప్రకారం కృష్ణ పెన్నా తుంగభద్ర నీటిపై హక్కులు హులక్కయ్యయన్నారు. 1980, 1954లో తుంగభద్ర ప్రాజెక్టు నుంచి ఆంధ్రప్రదేశ్ కు 20 శాతం సాగునీరు 80శాతం విద్యుత్ శక్తి, కర్ణాటక రాష్ట్రానికి 89శాత నీరు 20శాతం విద్యుత్ పంపిణీ కారణంగా రాయలసీమ తీవ్రంగా నష్టపోయిందన్నారు. పరిస్థితులు ఇలాగే కొనసాగి తే రాయలసీమ ఎడారి కావడం తథ్యమన్నారు. ఈ పరిస్థితి రాకుండా ఉండడానికే తాను ప్రత్యేక రాష్ట్రం డిమాండ్‌ను కేంద్రం దృష్టికి తీసుకెళ్ళానన్నారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ వరకు లిఖిత పూర్వకంగా లేఖ కూడా రాశానన్నారు. కేంద్రం నుంచి ఎటువంటి కదలికలు లేకపోవడంతో తాను మళ్లీ ప్రత్యేక రాష్ట్రం కోసం మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టానని తెలిపారు. 27న రాయలసీమ సమస్యల గురించి చర్చించడానికి అనంతపురంలో పొలి కేక కార్యక్రమం నిర్వహిస్తున్నానని, ఈ కార్యక్రమానికి రాయలసీమ నుంచి ఎత్తున ప్రజలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

# కు.ని.పద్ధతులు పాటించండి



పెండ్లిమర్రి, జూలై 11, సూర్య న్యూస్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గురువారం డాక్టర్ జె.వి.ఆర్ ప్రసాద్, డాక్టర్ సమీరా భాను అధ్యక్ష తన ప్రపంచ జనాభా దినోత్సవం అవగాహన ర్యాలీ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ స్వాతంత్ర అమృత మహొ త్సవం సందర్భంగా కుటుంబ సంతోషం, శ్రేయస్సు కోసం కుటుంబ నియం త్రణ పద్ధతులు పాటించాలని ప్రతిజ్ఞ చేపించారు. వాల్త్ ఎడ్యుకేటర్ శ్రీదేవి మాట్లాడుతూ అందరు కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలని అందులో కొన్ని శాస్విత పద్ధతులు (ట్యూబెక్టమీ, వ్యాసక్టమీ)కొన్ని తాత్కాలిక పద్ధతులు నిరోద్, (మగవారికి) గర్భనిరోధక మాత్రలు (ఆడవారికి)కాఫర్- టి, అత్యవసర గర్భ నిరోధక మాత్రలు, అంతర ఇంజక్షన్ వంటి గర్భనిరోధ సాధనాలు అన్ని ప్రతి ప్రభుత్వ వైద్యాశాల ఉచితంగా అందుబాటులో ఉంటాయని

# ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ను ఘనంగా సన్మానించిన ఎంపీపీ వీర నారాయణరెడ్డి



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ ఎమ్మెల్యేగా గెలిచి తొలిసారిగా తన సొంత మండలం బ్రహ్మంగారిమఠం మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌ను ఎంపీపీ వీర నారాయణరెడ్డి ఘనంగా ఆహ్వానించి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనం తరం ఎంపీపీ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌ను తన కార్యాలయానికి ఆహ్వానించి తన సీట్లో ఎమ్మెల్యేను కూర్చోబెట్టి మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలను ఎమ్మెల్యేకు పరిచయం చేపించారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, ముడుమాల పోలిరెడ్డి, ఎస్సార్ శ్రీని వాసుల రెడ్డి, డైరెక్టర్ మన్యం శంకర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, తెలుగు దేశం జనసేన నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# సౌత్ జోన్ హాకీ క్రీడల్లో విజేతలు



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలోని ధ్యాన్చంద్ క్రీడా మైదానంలో జరుగుతున్న సౌత్ జోన్ హాకీ జట్టులో స్త్రీల విభాగంలో కేరళ వర్సెస్ పాండిచ్చేరి ఆడగా విజేతగా కేరళ జట్టు నిలిచింది. తమిళనాడు కర్ణాటక పోటీపడగా విజేతగా కర్ణాటక జట్టు నిలిచింది, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ పోటీ పడగా విజేతగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది, బాలుర విభాగంలో తమిళనాడు పాండుచెర్రీ పోటీ పడగా తమిళనాడు విజేతగా నిలిచింది, తెలంగాణ కేరళ పోటీ పడగా తెలంగాణ జట్టు విజేతగా నిలిచింది, ఆంధ్రప్రదేశ్ కర్ణాటక పోటీ పడగా కర్ణాటక విజేతగా నిలిచింది.

# ఘనంగా మహాభారతం



చిన్నమండెం మేజర్ న్యూస్ చిన్నమండ మండలం లోని మల్లూరు కొత్తపల్లి గ్రామాల మధ్య వెలిచినటువంటి మల్లూరు అమ్మ గుడి వద్ద మహాభారత గురువారం నుండి ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు. మల్లూరు అమ్మ గుడి నిర్మాణంలో ఉన్నందువల్ల కొన్ని అనివార్య కారణాలవల్ల గత వేసవికాలంలో మహాభారతము చెప్పడానికి వీలు లేకుండా పోవడం వల్ల జరగబోయే కాలములో మహాభారతం చెప్పాలన్న ప్రస్తుతం ఐదు రోజులు పాటు కొన్ని ఘట్టాలలో మహా భారత పర్వాన్ని వినిపించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు ఈ మహాభారతాన్ని శ్రీమతి శారద భాగవతారిణి గారు ఈ ఐదు రోజులపాటు మహాభారతాన్ని ప్రజలకు వినిపించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు ఈ ఐదు రోజులు జరిగే మహాభారతం ను చెవులారా విని కనులారా తొలగించాలని నిర్వాహకులు తెలిపారు


**YERRAGUNTLA NAGARA PANCHAYAT**

**'e' Procurement Tender Notice No. 01 /E1/2024-25**

**Dt: 11.07.2024 (Short Tender)**

**Anna Canteen Grant/MGF 2024-25**

| |
|---|
| Est.Cost (1 no.of works): 6.30 Lakhs |
| Bid Document Downloading Start Time 12.07.2024@ 10.00 AM. |
| Bid document downloading end date: 18.07.2024 @ 4.00 PM. |
| Last date / Time of receipt of Tender: 18.07.2024 @ 5.00 PM. |

Contact: Commissioner,
Yerraguntla Nagar Panchayat - 9000103129
Further details can be seen @ 'e' Procurement market place @ https://tender.apeprocurement.gov.in
Assistant Engineer, Contact No.8179056290.
Deputy Executive Engineer, Contact No. 7386141097

**Commissioner,**
Yerraguntla, Nagar Panchayat

## మైనర్లు వాహనాలు నడపకండి: ఎంవిఐ



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : ప్రాణాలు విలు వైనవి.. ప్రాణాలు పోతే తిరిగి రావు.. పిల్ల లు చేసిన తప్పులకు తల్లిదండ్రు లకు శిక్ష వేయకండి... డ్రైవింగ్ రాకుండా మైనర్లు వాహ నాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని మదనపల్లె మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శివలింగయ్య తెలిపారు. గురువారం సాయంత్రం మదనపల్లి జ్ఞానాంబిక కళాశాలలో రోడ్డు సేఫ్టీ, కొత్త చట్టాలు, రోడ్డు ప్రమాదాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు రెండవ పట్టణ పోలీ సుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎం.వి.ఐ శివలింగయ్య మాట్లాడుతూ... తల్లిదం డ్రులు అహర్నిశలు పరి తపించేది వారిని ఉన్నత శిఖరాలకు వచ్చేర్చాలన్న ఆశయమే అన్నారు. పిల్లలు బాగా చదివి పరియోజకులు కావాలని కళాశా లకు పంపితే.. వారు స్నేహితులతో డ్రైవింగ్ లైసెన్స్ లేకపోయినా, డ్రైవింగ్ రాకున్నా వాహనాలను నడిపి రోడ్డు ప్రమాదాలకు గురై ఎంతో విలువైన ప్రాణా లను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోయిన విలువైన ప్రాణం ఎన్ని కోట్లు ఖర్చుపెట్టినా తిరిగి రాదన్నారు. ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులకు ఆశ, ఆశయం నెరవేర్చకుండా అనంత లోకాలకు అర్థాం తరంగా వెళ్ళిపోయి కడుపుకోత మిగిల్చ వద్దన్నారు. చెడు స్నేహాలు చేసి మద్యం, సిగరెట్, గంజాయి వంటివి తాగి పాడైపోవద్దన్నారు. విద్యార్థులు బుద్ధిగా చదువుకుని కళాశాలకు గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కొత్త చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచిం చారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం డ్రైవ్ చేయడం వంటివి చేయవద్దని సూచించారు.. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ గురు ప్రసాద్, ప్రిన్సిపల్ రమాదేవి, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ రైటర్ రామ్మూర్తి విద్యార్థులు పాల్గొన్నారు.

## కౌలు రైతులు పంట సాగు దరఖాస్తు

యర్రగుంట్ల మేజర్ న్యూస్ మండలంలోని కౌలు రైతులు పౌలు పత్రాల కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని గురువారం ఎమ్మార్వో సౌజన్య లక్ష్మి విలేకరుల సమావేశంలో తెలిపారు. మాట్లాడుతూ కౌలు రైతులు ఎవరైనా ఉంటే పంట సాగు హక్కు పత్రములకు సంబంధించి ప్రభుత్వం మంజూరు చేస్తున్నారని ప్రజలు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కౌలు పత్రం ద్వారా పంట సాగు చేసుకునే కౌలు రైతులకు ఇన్సూరెన్సో ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ, అర్హులు అవుదురని,పంట సాగు హక్కు పత్రం కొరకు సంబంధిత గ్రామ సచివాలయం నందు గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించవచ్చు అని ఆమె తెలిపారు.

## పాత్రికేయులకు స్థలాల,ఫీజుల రాయితీపై కలెక్టర్‌కు జాప్ వినతి



సిద్ధవటం మేజర్ న్యూస్ జిల్లాలోని పాత్రికేయుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజు రాయితీ 60 శాతం కల్పించా లని, పాత్రికేయుల కుటుంబాలకు ఇంటి స్థలాల మంజూరుకు చర్య లు తీసుకోవాలని కడప జర్న లిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్) గురువారం కడప కలెక్టర్ లోతేటి. శివశంకర్‌ను కలసి వినతిపత్రం అందజేయడం జరిగింది ,ఈ సంద ర్భంగా కలెక్టర్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాన్ని అందజేసి మర్యాద పూర్వకం గా సత్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో జాప్ స్టేట్ జనరల్ సెక్రెటరీ ఆర్.వి. సూర్యనారాయణ రెడ్డి, కడప జిల్లా అధ్యక్షులు మాదాల. వెంకటేశ్వర్లు, స్టేట్ దాడులు దౌర్జన్యాల కన్వీనర్ మామిడి .ఎల్లారెడ్డి, కడప జనరల్ సెక్రెటరీ భరత్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం నాగేష్ ,జాప్ సభ్యులు పాల్గొన్నారు

### ప్రపంచ జనాభా దినోత్సవం

చాపాడు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చాపాడు నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రపంచ జనాభా దినోత్సవంను డాక్టర్ పి.ఓబు లేసు, డాక్టర్ బి.శ్రీవాణి ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ఈ సందర్భం గా డాక్టర్లు మాట్లాడుతూ తల్లి మరియు బిడ్డ శ్రేయస్సు కోసం సరైన సమయంలో గర్భధారణ మరియు బిడ్డ బిడ్డకు మధ్య అంతరం కుటుంబ ప్రణాళిక అనేది అభివృద్ధి చెందిన భారతదేశానికి కొత్త గుర్తింపు మరియు దంపతులకు గర్వ కారణమని డాక్టర్ ఓబులేసు, డాక్టర్ శ్రీవాణి పేర్కొన్నారు. రోజు రోజుకు మన దేశ జనాభా పెరుగుతున్నందున దేశ ఆర్థిక పరిస్థితి కూడ మెరుగుపడా లన్నారు. కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య సూపర్ వైజర్స్ సరస్వతీ, బాబురెడ్డి, యంఎల్‌హెచ్‌పి ఫర్హా ట్ అంజుమ్, ఆశాకార్యకర్తలు లక్ష్మీదేవి, జ్యోతి, రామసుబ్బమ్మ, పాల్గొన్నారు.

## విఆర్ఓ జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయాలి : సీపీఐ



బద్వేలు మేజర్ న్యూస్: బద్వేలు ఎమ్మార్వోకి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సంద ర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.వీరశేఖర్ మాట్లాడుతూ బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని కబ్జాకు గురైన సి.కొత్తపల్లి పొలంలో ఒకటో సర్వే నెంబర్ నుండి 90వ సర్వే నెంబరు వరకు ఉన్న వందలాది ఎకరాల భూములు కబ్జాకు గురి అయ్యాయని దీనికి ప్రధానంగా సి కొత్తపల్లి పొలం వీఆర్వో జగదీశ్వర్ రెడ్డి తన చేతివాటాన్ని ప్రదర్శిస్తూ ఎక్కడైతే ప్రభుత్వ భూములు ఉన్నాయో వాటిని గుర్తించి కబ్జాదా రుల నుండి లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటూ వారికి అంటగట్టడం లో ప్రధాన పాత్ర పోషిస్తున్నాడని దానికి బద్వేలు ఎమ్మార్వో సహకరిస్తున్నాడని ఆయన అన్నారు నామ్కె వాస్తుగా ప్రభుత్వ బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ ఏర్పాటు చేసిన మరుక్షణం ఆ బోర్డులు మాయమైన కూడా వారి పైన ఎలాంటి చర్యలు తీసుకోలేదని దాని వెనక కబ్జాదారుల నుండి ఎంత చేతులు మారాయో అర్థమవుతుందని అలాగే బద్వేలు గోపవరం మధ్యలో ఉన్నటు వంటి కోట్లాది రూపాయలు విలువైన ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి సొమ్ము చేసుకుంటుంటే రెవెన్యూ యంత్రాంగం చోద్యం చూస్తూ సహరిస్తుందని ఎమ్మార్వో ఆఫీసు ముందరే ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాలను కాపాడలేని దయనీయస్థితిలో రెవెన్యూ వ్యవస్థ కొనసాగుతుందని ఆయన అన్నారు. భూకబ్జాదాలకు సహకరిస్తున్న బద్వేలు గోపవరం ఎమ్మార్వోల మీద ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాల ను ఆర్డిఓ స్పందించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలనీ, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతుందని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పి.బాలు పట్టణ నాయకులు రమణ ఓబులపతి మోహనరెడ్డి రామసుబ్బారెడ్డి గౌరి శ్రావణి నాగజ్యోతి మధు మహేష్ పాల్గొన్నారు.

## వాంతులు విరేచనాలతో వ్యక్తి మృతి




ఖాజీపేట మేజర్ న్యూస్ మండల కేంద్రమైన ఖాజీపేటలోని మిడుతూరు గ్రామంకు చెందిన బయనపల్లి.సునీల్ 19 గత వారం రోజుల నుండి వాంతులు విరేచనాలతో బాధపడుతున్నాడు బుధవారం రోజున రాత్రి ఎక్కువ కావడంతో సునీల్ ను ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించారు అక్కడ డాక్టర్లు సరైన వైద్యం అందించక పోవడంతో కడప పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి సునీల్‌ను తరలించారు వాంతులు విరేచనాలు తగ్గకపోవడంతో సునీల్ మృతి చెందాడని బంధువులు తెలిపారు వైద్య సిబ్బంది గ్రామంలో పర్యటించి నీటి నమూనా పరీక్షకు పంపించామన్నారు దానికి సంబంధించి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలపాలని గ్రామస్తులు వాపోయారు విషయాన్ని తెలుసుకున్న కడప డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ నాగరాజు గ్రామములో ప్రకటించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తినే ఆహారము మరియు త్రాగునీరు పట్ల శ్రద్ధ వహించాలని గ్రామ ప్రజలకు సూచించారు వాంతులు విరోచనాలు గ్రామంలో ఉన్నాయని తెలుసుకొని బాధితులకు ప్రత్యేక వైద్యం అందించాలని సిబ్బందిని ఆదేశించారు చేతికి అంది వచ్చి నా కొడుకు మరణించడంతో ఆ కుటుంబం తల్ల ఢిల్లీ పోయింది సునీల్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి వైద్య బృందం గ్రామంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు

## గుడ్ విల్ కంప్యూటర్స్ 6వ వార్షికోత్సవం



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని అమ్మచెరువు మిట్టనందు గల వెలుగు సంస్థలో గుడ్ విల్ కంప్యూటర్స్ 6వ వార్షికోత్సవ వేడుకలను గురు వారం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి గుడ్ విల్ కంప్యూటర్స్ అధినేత అజయ్,1వ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ.హరిహర ప్రసాద్,బిజెపి నాయకులు బండి ఆనంద్,జెసిబి మధుసూధన్,2వ పట్టణ పోలీస్ స్టేషన్ రైటర్ రామ్మూర్తి, గుడ్ విల్ కంప్యూటర్స్ విద్యార్థులు ముఖ్య అతిథిలుగా వెలుగు సంస్థకు విచ్చేయగా పిల్లలు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా 1వ పట్టణ పోలీస్ స్టేషన్ యస్.ఐ.హరిహర ప్రసాద మాట్లాడుతూ మానవ సేవే – మాధవ సేవ అని,ఈ వెలుగు సంస్థలో సేవలు అందిస్తున్న సెక్రటరీ ఎం.ఉదయ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మి సిబ్బందికి ఆయన హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. మున్ముందు వెలుగు సంస్థకు తనవంతు సహకారం అందజేస్తామని తెలిపారు.అనంతరం గుడ్ విల్ కంప్యూ టర్స్ అధినేత అజయ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థులకు ఇప్పుడు అనుసరిస్తున్న కొత్త పాశ్చత్య దేశ సంస్కృతి కేక్ కట్ చేయడం,రోడ్లపై బైక్స్ పైన చేసే విన్యాసాలను పక్కనబెట్టి,దివ్యాంగులకు తమవంతు సహాయం చేయాలని,మంచి పనులు చేయడం వలన మనస్సు బుద్ధి సంతృప్తి చెందుతుందని తెలిపారు.ఇందులో భాగంగా వెలుగు సంస్థకు గౌతమ బుద్ధుని చిత్రపటాన్ని బహుమతిగా అందజేశారు.అనంతరం వెలుగు చిన్నారులకు వృద్ధు లకు పండ్లు,స్నాక్స్,అవసరార్థమైన కొన్ని మందులను వితరణ చేశారు. అనంతరం అతిథులను గుడ్ విల్ కంప్యూటర్స్ తరపున శాలువాలతో సత్కరిం చి మొమెంటోను అందజేశారు. అజయ్‌ని వెలుగు సంస్థ తరుపున కన్వీనర్ భాగ్యలక్ష్మి శాలువాలతో సత్కరించి మొమెంటోను అందజేశారు.ఈ కార్య క్రమంలో వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి,వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి,వెలుగు ప్రిన్సిపాల్ పి.లీనా కుమారి సిబ్బంది పాల్గొన్నారు.

## అతిసార నుండి పిల్లలను రక్షించండి



చాపాడు మేజర్ న్యూస్ : మండలంలోని ప్రజలు అందరు అతిసారా వ్యాధి గురించి తెలు సు కోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ ఓబు లేసు గురువారం ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు తెలియజేశారు. వెదురూరు, నరహరిపురం పాఠశాలలోని, అంగన్వాడీ కేంద్రాలకు సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నక్కలదిన్నె ఆసుపత్రులలో " స్టాప్ డయేరియా "అనే కార్యక్రమంను జులై ఒకటవ తేదీ నుండి ఆగస్టు 31 వ తేదీ వరకు జరుగుతుందని డాక్టర్లు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు శ్రీవాణి, డాక్టర్ ఓబులేసులు ప్రజలతో మాట్లాడుతూ మీ బిడ్డలకు ఒక రోజు లో మూడు లేదా నాలుగు అంతకంటే ఎక్కువ సార్లు పలుచగా విరోచనాలు అయితే దాన్ని అతిసార అంటారని, అందువలన విటమిన్ "ఏ " సిరప్ త్రాగిం చాలి, స్వచ్ఛమైన తాగునీటిని ఉపయోగించాలి. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య, సూపర్‌వైజర్స్ సరస్వతీ, బాబు రెడ్డి, యంఎల్ హెచ్ పి ఫర్హాట్ అంజుమ్, ఆశా కార్యకర్తలు లక్ష్మీదేవి, జ్యోతి, వేదమణి, రామసుబ్బమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, గ్రామం ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్యాయత్నం



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : కుటుంబ సమస్యలతో ఓ యువకుడు పురుగుమందు తాగి ఆత్మహత్యా యత్నా నికి పాల్పడ్డాడు. గురువారం పుంగ నూరులో వెలుగు చూసిన ఘటనపై ఎస్ఐ సుబ్బారెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. పుంగనూరుకు చెందిన రాధాకృష్ణ (24) కుటుంబ సమస్యల కాం ణంగా తీవ్ర మనస్తపం చెందాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగు మందు తాగి ఆత్మహత్యా యత్నా నికి పాల్పడ్డాడు. స్థానికులు గమనించి బాధితున్ని చికిత్స కోసం మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించగా, డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్య చికిత్సలు అందించారు. పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్ల సలహా మేరకు అక్కడి నుంచి తిరుపతి రుయాఆస్పత్రికి వేల్లారు. కేసు దర్యాప్తులో ఉంది.

# ఆరోగ్య కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకురావాలి

## మంత్రికి వినతిపత్రం ఇచ్చిన గాడి భాస్కర్



చెన్నూరు, మేజర్‌న్యూస్: చెన్నూరు మండలంలో 4 కోట్ల 70 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన 30 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి (సిహెచ్‌సి)ని మండల ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వైద్య ఆరోగ్య, సంక్షేమ శాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్‌ను చెన్నూరు మండల బీజేపీ అధ్యక్షులు గాడి భాస్కర్ కలిసి వినతిపత్రాన్ని అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గాడి భాస్కర్ మాట్లాడుతూ చెన్నూరు మండలంలో గత ప్రభుత్వ హయాంలో నాలుగు కోట్ల డెబ్బై లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రం 30 పడకలతో నూతన భవనం మంజూరు చేశారని అయితే నిర్మాణ పనులు లేటు కావడంతో రోగులకు ఇబ్బందికరంగా ఉందని ప్రస్తుతం రూరల్ ట్రైనింగ్ హెల్త్ సెంటర్లో రోగులకు వైద్య సేవలు అందిస్తుండడంతో రోగులకు ఇబ్బందిగా ఉందని ఆసుపత్రి సిబ్బంది తక్కువ ఉన్నారని అలాగే మందుల కొరత ఉందని వినతిపత్రంలో తెలిపానన్నారు. అంతేకాకుండా చెన్నూరులో ఇంతవరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం లేక ఎంపీడీవో కార్యాలయంలో సబ్ సెంటర్ నడుపుతున్నారని.కొండపేట బలసింగాయపల్లి, కనపర్తి, షుగర్ ఫ్యాక్టరీ గ్రామాలన్ని కొండ ప్రాంతం దగ్గరలో ఉన్నాయని అక్కడి నుండి రోగులు చెన్నూరుకు వచ్చి చికిత్స చేయించుకోవాలంటే చాలా ఇబ్బందికరంగా ఉందని కావున నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని కొండపేటలో నిర్మిస్తే సమీప గ్రామాల ప్రజలకు వైద్య సేవలు పొందేదుకు సౌకర్యవంతంగా ఉంటుందని అలాగే నిర్మాణంలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని త్వరలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడమే కాకుండా మందుల కొరత లేకుండా చూడాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు.

# కలెక్టర్‌ను కలిసిన ఎస్‌సి మోర్చా అధ్యక్షుడు శ్రీరాములు



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : కడప జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ని భాజపా ఎస్ సి. మోర్చా కడప జిల్లా అధ్యక్షులు కోడి మూర్తి శ్రీరాములు. మర్యాద పూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బాలుర బాలికల హాస్టల్లో మరియు. పులివెందుల అసెంబ్లీలో పరిధిలో ఉండే హాస్టలను సందర్శించడం జరిగింది. మౌలిక వసతులు భాగపరచాలని విద్యార్థులకు మంచి విద్య అందించాలని కలెక్టర్‌ని కోరడమైనది. ఈ కార్యక్రమంలో బిజెపి ముఖ్య నాయకులతో కలసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రేషన్ బియ్యం అక్రమ రవాణా పై పోలీసుల దాడులు



కడప, మేజర్‌న్యూస్ : జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో రేషన్ బియ్యం (పి.డి.ఎస్) అక్రమ రవాణా పై కడప పోలీసుల దాడులు నిర్వహించారు. చెన్నూరు పట్టణంలో 2000 కేజీల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకొని బ్రహ్మయ్య గోడౌన్ వద్ద 250, నాగిరెడ్డి గోడౌన్ వద్ద 150 బస్తాల బియ్యాని స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.అలాగే జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. పి.డి.ఎస్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటా మని పోలీసులు తెలిపారు. ఈ దాడుల్లో చెన్నూరు ఇన్‌ఛార్జ్ సి.ఐ నారాయణ యాదవ్, సిబ్బంది పాల్గోన్నారు.

# డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయండి

## మంత్రికి వినతిపత్రం అందజేత



వేంపల్లె, మేజర్‌న్యూస్: పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లె పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి నందు డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ని కోరారు. గురువారం అనంతపురంలో మంత్రిని గాలిహరిప్రసాద్ సాదరాభిమానంగా కలిశారు. అనంతరం వేంపల్లెలోని ప్రభుత్వ ఆసుపత్రి, కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికోసం ప్రత్యేకంగా డయాలసిస్ కేంద్రాన్ని మంజూరు చేయాలన్నారు. కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తులు దూరపు ప్రాంతాలకు వెల్లి చికిత్స చేయించాల్సిన పరిస్థితి నెలకొందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని వేంపల్లెలో అందుకు సంబంధిత చికిత్స కేంద్రం ఏర్పాటు చేస్తే వ్యాధిగ్రస్తులకు ఎంతో మేలు జరుగుతుందని మంత్రికి ఆయన వినతిపత్రం అందజేశారు. అలాగే అసంపూర్తిగా నిలిచిపోయిన ఆసుపత్రి నూతన భవనాలకు నిధులు మంజూరు చేయాలని, 9 మంది వైద్యులు ఉండాల్సిన చోట కేవలం 5 మంది మాత్రమే వైద్యులు ఉన్నారన్నారు. మిగిలిన వారిని తక్షణమే నియమించి ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలన్నారు. అంతేకాకుండా ఆసుపత్రిలో ఆధునిక ఎక్స్ రే మిషన్ ఉన్నప్పటికీ టెక్నీషియన్ లేని కారణంగా నిరుపయోగంగా ఉందని, వెంటనే టెక్నీషియన్ ను నియమించి, ఎక్స్ రే మిషన్ ను అందుబాటులోకి తేవాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి అన్ని విభాగాలకు వైద్యులను నియమిస్తామని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు గురి కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని గాలిహరిప్రసాద్ పేర్కొన్నారు.

# ప్రజల సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తాం

## -రాష్ట్ర బిజెపి కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోవర్ధన్ రెడ్డి



జమ్మలమడుగు, మేజర్ న్యూస్: జమ్మలమడుగు నియోజకవర్గంలోని ఆయా మండలాల ప్రజలు తమకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకుని వస్తే వాటిని ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర బిజెపి కిషోర్ మోర్చా కార్యవర్గ సభ్యులు చదిపిరాల్ల గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం జమ్మలమడుగు పట్టణంలోని బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలకు నిత్యం స్థానిక పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటానని ఏమన్నా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకుని వస్తే వాటిని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి త్వరగా పరిష్కరిస్తానని తెలిపారు. అనంతరం పలువురు ప్రజలు తమ సమస్యలతో వినతి పత్రాలు గోవర్ధన్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డీకే కొండారెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 10 వేలు విలువ గల విద్యాసామాగ్రి వితరణ




పీలేరు మేజర్ న్యూస్ : పీలేరు మండలం దేవల వారిపల్లి ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రూ. 10 వేలు విలువగల విద్యా సామాగ్రి వితరణ చేశారు. పులిచెర్ల మండలం ఆరవ బండ్లపల్లి కి చెందిన సుధాకర్ నాయుడు తల్లి పద్మా వతమ్మ జ్ఞాపకార్థం విద్యార్థులకు అందించారు. ప్లేట్లు, నోట్ బుక్స్, పలకలు, పెన్నులు, పెన్సిల్లు ఇతర విద్యా సామాగ్రి అందించారు. ఈ కార్యక్రమంలో పీలేరు ఎంఈఓ లోకేశ్వర్ రెడ్డి, పాఠశాల హెచ్ఎం విశ్వనాథరెడ్డి, ఉపాధ్యాయుడు సురేష్ బాబు, సుధాకర్ నాయుడు, సాంబశివ నాయుడు సుబ్ర హ్మణ్యం నాయుడు, పరంధామనాయుడు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శభాష్ పంతగాని

మొదటిపేజీ తరువాయి



అని చెప్పకుండా తమ పరిధిలో చేయగలిగిన పనులను వెంటనే చేసి చూపించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భారీ నిధులు ఖర్చు పెట్టవలసి వస్తే ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్ళవచ్చు కానీ, మన పరిధిలో పరిష్కరించగలిగిన సమస్యలను అందరం కలిసి పరిష్కరిస్తే ప్రభుత్వ ఆశయాలకు అండగా నిలవ వచ్చని పంతగాని నిరూపించారు.

### చంద్రన్న బాటలోనే నడుస్తా: పంతగాని

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అడుగుజాడల్లోనే నడుస్తానని, రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం వచ్చినందున ప్రతి ఒక్కరు ఎటువంటి సమస్యలు లేకుండా ఉండాలన్నదే తమ అభిమతం అని, ముఖ్యంగా చదువుకునే విద్యార్థులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసేలా ప్రభుత్వం పక్కా ప్రణాళికలు సిద్ధం చేసిందని, అందుకే స్థానికంగా పరిష్కారమయ్యే సమస్యలను తామే అందరం కలిసి పరిష్కరించుకునే విధంగా ముందుకు కదిలామని, ఇలా చేయడం వలన తమ అధినేత చంద్రబాబు నాయుడు విజన్ కు అనుగుణంగా పనిచేయడమే తమ లక్ష్యం అని ఆయన తెలియజేశారు. ప్రతి సమస్యకు ప్రభుత్వమే జవాబుదారీగా ఉండాల్సిన అవసరం లేదని, ప్రతి నాయకుడు కార్యకర్త తమ తమ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ముందుకు వస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని, అలాగే ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందని, కావున చంద్రన్నకు అండగా ప్రభుత్వానికి తోడుగా ప్రతి నాయకుడు సమస్యలపై దృష్టి సారించి స్థానికంగా పరిష్కరించగలిగిన వాటిని పరిష్కరించాలని, అందుకు టిడిపి సైనికునిగా, చంద్రన్న అనుచరునిగా తాను ఎల్లప్పుడూ దృష్టి సారిస్తానని ఆయన తెలియజేశారు. ఒక్క ప్రభుత్వ హాస్టల్స్ ఏ కాకుండా, ప్రజలకు ఎదురవుతున్న ప్రతి సమస్యపై తాము దృష్టి సారిస్తామని తప్పనిసరిగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన తెలియజేశారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో బీకాం కోర్సును తొలగించడం దుర్మార్గం

## రాష్ట్ర విద్యాశాఖ మంత్రి స్పందించాలి



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు డిగ్రీలో ప్రవేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందన్నారు. అందులో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం జనరల్ కోర్సును ఎత్తివేస్తున్నట్టు తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంభరించుకోవాలని గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం.ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు జిఆర్ఎస్ వైఫ్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఎంతో మంది పేద మధ్య తరగతి విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కోసం బీకాం జనరల్ కోర్సును చదవడానికి శ్రద్ధ చూపుతున్నారని అయితే రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం జనరల్ కోర్స్ తొలగిస్తున్నట్లు ప్రకటిస్తూ ప్రైవేటు డిగ్రీ కళాశాలలో బీకాం జనరల్ కోర్సును కొనసాగిస్తున్నట్లు ప్రకటన చేయడం అన్యాయమన్నారు అలా చేయడంవల్ల ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ కళాశాలలో విద్యార్థులు లేక మూతపడుతున్న పరిస్థితి ఆంధ్రప్రదేశ్‌లో కనపడు తోందన్నారని ఆవేదన వ్యక్తంచేశారు ఈనెల 10వ తేదీ నుంచి డిగ్రీ ప్రవేశాలకు కౌన్సిలింగ్ జరుగుతున్న సందర్భంగా ఇప్పటికి ఆన్లైన్లో రిజర్వేషన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం జనరల్ కోర్స్ ఆప్షన్ కనిపించక పోవడం శోచనీయ మన్నారు. కానీ ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో మాత్రం బీకాం జనరల్ కోర్స్ కనబడుతోందిని చెప్పారు. కావున దీనిపైన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే స్పందించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కూడా బీకాం జనరల్ కోర్సును కొనసాగించాలని కోరారు లేనిపక్షం లో విద్యార్థులకు అండగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో నగర అధ్యక్ష కార్యదర్శులు నవీన్,రెడ్డి సాయి తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలు ప్రతి ఒక్కరూ బడికి వెళ్లాలి

**-మండల విద్యాశాఖ అధికారి చింతకాయల చౌడయ్య**



జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్ : బడి ఈడు పిల్లలందరూ ప్రతి ఒక్కరు బడికి వెళ్లి ఉత్తమ విద్యాబుద్ధులు నేర్చుకోవాలని పెద్దముడియం మండల విద్యాశాఖ అధికారి చింతకాయల చౌడయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని భీమగుండం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పట్నం తిరుపాలు మరియు వివిధ ఉపాధ్యాయులతో కలిసి గ్రామంలోని పురవీధుల్లో బడికి పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యకు సంబంధించిన వివిధ రకాల స్లోగన్స్ తో విద్యార్థులు ప్లకార్డులు తీసుకొని గ్రామంలో ర్యాలీగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి చౌడయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఉచితంగా యూనిఫారం, టై, బూట్లు తదితర వస్తువులు అందించడంతోపాటు విద్యార్థులకు నాణ్యమైన విద్యాబుద్ధులు నేర్పిస్తారని తెలిపారు. 5 సంవత్సరాల పూర్తయిన పిల్లలు బయట ప్రాంతాల్లో తిరగరాదని బడిలోనే ఉండాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తే చిన్న పిల్లల భవిష్యత్తు బంగారుమయం అవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటసుబ్బయ్య, రమేష్ బాబు, నాగరాజు, జాన్సన్ కుమార్, దేవదాసు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు జింకలతో తీవ్ర సమస్యలు

**పంటలకు తీవ్ర నష్టం కలిగిస్తున్న జింకలు**



తొండూరు, మేజర్‌న్యూస్ : తొండూరు మండలంలో రైతులకు జింకలతో తీవ్ర సమస్యలు ఎదురవుతున్నాయి. తొండూరు మండలంలో మూడు వేల పై చిలుకు జింకలున్నాయని రైతులు చెప్పుతున్నారు. ఇవి పంటలకు నష్టం కలిగిస్తూ, అన్నదాతలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. జింకలు మిగతా వన్యప్రాణుల్లా అడవుల్లో కాకుండా గడ్డి భూములు, పంట పొలాలు నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో ఉంటాయి. సమీపంలోని పంటలపై ఆధారపడతాయి. వాటిని పంటల రక్షణకు రైతులు పగలు రాత్రి పొలాల దగ్గర కాపలా ఉంటున్నారు. ఈ సమస్యను ఫారెస్ట్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలి రైతులకు కంచె వేసుకోనెందుకు ప్రభుత్వం 90 సబ్సిడీ శాతం కంచె మంజూరు చేయాలని పలు గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## వనిపెంట రేంజ్‌లో కూంబింగ్



మైదుకూరు, మేజర్‌న్యూస్ : వనిపెంట రేంజ్ పరిధిలో గల అన్ని ముఖ్యమైన ప్రదేశాలను మూడు టీంలు ఎర్రచందనం అక్రమ రవాణాపై గాలింపు చర్యలు చేపట్టారు. ఒక్కో టీంలో 5 మంది కలసి వనిపెంట – రుద్రవరం రేంజ్ బార్డర్ వనిపెంట – పోరుమామిళ్ళ రేంజ్ బార్డర్ వరకు అన్ని ప్రాంతాలలో కూబింగ్ చేయడమందని వనిపెంట ఫారెస్ట్ ఆఫీసర్ ప్రవీణ్, డిప్యూటి ఫారెస్ట్ ఆఫీసర్ అన్వర్ హుసేన్ తెలిపారు. ఇప్పటి వరకు ఎటువంటి నేరాలకు సంబంధించి ఆనవాళ్ళు కనపడలేదన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణాకు సంబంధించి వివరాలు తెలిస్తే వారు వెంటనే ఫారెస్టు అధికారులకు తెలపాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని, వారికి నగదు ప్రోత్సాహకాలు కూడా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు బీట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ సుజల పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్టా




మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు పట్టణం మూలబాటలో ఎన్టీఆర్ సుజల పథకం గురువారం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రారంభించారు. క్యాన్ వాటర్ రూ. 5ల చొప్పున వార్డు మరియు పట్టణంలోని వారు ఎవరైనా తీసుకోనవచ్చునన్నారు. కరెంటు బిల్లు మరియు నీటిని పంపుటకు అయ్యే ఖర్చు మున్సిపాల్టి భరిస్తుందన్నారు. కావున నిర్ణీత ధరను నిర్ణయించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పాల మాబు, పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ వ్యాసక్టమి సర్జన్‌గా డాక్టర్ సానే శేఖర్



పుల్లంపేట, మేజర్ న్యూస్ : వరల్డ్ పాపులేషన్ డే సందర్భంగా బెస్ట్ వ్యాసక్టమీ సర్జన్ గా డాక్టర్ సానే శేఖర్ గురువారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ చేతుల మీదుగా అవార్డును అనుకున్నారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన అవార్డు అందుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సానే శేఖర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బెస్ట్ వ్యాసక్టమి సర్జన్ గా ప్రశంసలు అందుకోవడం చాలా ఆనందంగా ఉందని, అలాగే ప్రపంచవ్యాప్తంగా జనాభా నియంత్రణకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సహకరించాలని, అలాగే ప్రతి ఒక్కరు ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని, రోజురోజుకు పెరుగుతున్న ప్రపంచ జనాభాన అరికట్టాలంటే ప్రతి ఒక్కరూ జనాభా నియంత్రణ పాటించాల్సిన అవసరం ఉందని, అలాగే తనతోపాటు కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ప్రతి డాక్టర్ కు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం



చాపాడు మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చాపాడు నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రపంచ జనాభా దినోత్సవంను డాక్టర్ పి.ఓబులేసు, డాక్టర్ బి.శ్రీవాణి ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ తల్లి, బిడ్డ శ్రేయస్సు కోసం సరైన సమయంలో గర్భధారణ మరియు బిడ్డ బిడ్డకు మధ్య అంతరం కుటుంబ ప్రణాళిక అనేది అభివృద్ధి చెందిన భారతదేశానికి కొత్త గుర్తింపు మరియు దంపతులకు గర్వ కారణమని డాక్టర్ ఓబులేసు, డాక్టర్ శ్రీవాణి లు పేర్కొన్నారు. జనాభాను నియంత్రించాలంటే మహిళలు శాశ్వత పద్ధతి అయిన ట్యూబెక్టమి ఆపరేషన్, పురుషులకు వేసక్టమి ఆపరేషన్ చేయించుకోవాలన్నారు. బిడ్డకు బిడ్డకు ఎడమ కావాలనుకున్నప్పుడు తాత్కాలిక పద్ధతులు అయిన కండోమ్ లు, నోటి మాత్రలు, ఐయుడి లు ఉపయోగించుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య సూపర్ వైజర్స్ సరస్వతీ, బాబు రెడ్డి, యంఎల్‌హెచ్ పి. ఫర్హాట్ అంజుమ్,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టిన అధికారులు



చెన్నూరు, మేజర్‌న్యూస్ : బుధవారం మండలంలోని మండల పరిషత్ సభ భవనంలో జరిగిన సర్వ సభ్య సమావేశంలో కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి దృష్టికి చెన్నూరు, గుర్రంపాడు, ఓబులంపల్లి చెందిన రైతులు కేసి ఉప కాలువలో వ్యర్థాలు వేయడంతోపాటు డ్రైనేజీ నీరు కాలువలో వదులుతుండడంతో సాగు నీరు కలుషితమై వస్తున్నందున పంటలు సాగు చేసేందుకు చాలా ఇబ్బందిగా ఉందని రైతుల సమస్యను పరిష్కరించాలని టీడీపీ మండల అధ్యక్షులు కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి సమావేశంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి పంచాయతీ కార్యదర్శి,ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ, కేసి కెనాల్ అధికారులు కలిసి పరిశీలించి ఎక్కడెక్కడ పైపులు ఉన్నాయో గుర్తించి వారికి నోటీసులు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదేశాలతో రైతుల సమస్య పరిష్కారం కొరకు గురువారం ఉదయం అధికారులు చర్యలు చేపట్టారు. చెన్నూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వినోద్ కుమార్,కేసి కెనాల్ వర్క్ ఇన్స్పెక్టర్ బాషా లు ఎక్కడెక్కడ అయితే మురుగునీటి పైపులు కాలువలోకి పెట్టారో పరిశీలించి వారందరికీ కాలువలోకి పైపులు లేకుండా తీసివేయాలని నోటీసులు ఇచ్చినట్లు పంచాయతీ కార్యదర్శి రామ సుబ్బారెడ్డి తెలిపారు. పైపులు తీసేందుకు 10 రోజులు గడువు ఇచ్చామన్నారు. అలాగే కాలువ సమీపంలో ఉన్న వారు మురుగునీరు కాలువలోకి రాకుండా ఇంకుడు గుంతలు తవ్వుకోవాలని,వ్యర్థాలను కాలువలో వేయకూడదని సూచించినట్లు తెలిపారు. కాలువలో వ్యర్థాల తొలగింపునకు చర్యలు చేపట్టనున్నారు దింతో త్వరలో రైతుల సమస్య తీరనుంది.

## బిసిజి టీకా సురక్షితం

**రాష్ట్ర టిబి సెల్ ఏపిఒ రవీంద్ర కుమార్**



రాయచోటి, మేజర్ న్యూస్ : బిసిజి టీకా సురక్షితమని, లబ్ధిదారులకు అడల్ట్ బిసిజి వ్యాక్సిన్ పై సంపూర్ణ అవగాహన కల్పించిన తర్వాత టీకాలు వేయడంతో క్షయ రహిత సమాజాన్ని నిర్మిద్దామని రాష్ట్ర టిబి సెల్ ఏపిఒ బి.రవీంద్ర కుమార్ ఆరోగ్య సిబ్బందికి సూచించారు. గురువారం ఉదయం శిబ్యాల గ్రామ పంచాయతీ పరిధిలోని తోగటపల్లె, చెర్లోవాండపల్లె, ముష్టిమేకల పల్లెలలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో అంతర్భాగమైన టిబి సెల్ ఆధ్వర్యంలో భారీగా జరుగుతున్న అడల్ట్ బిసిజి వ్యాక్సినేషన్ కార్యక్రమంలో రాష్ట్ర టిబి సెల్ ఏపిఒ బి.రవీంద్రకుమార్ తోపాటు అన్నమయ్య జిల్లా అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డాక్టర్ శైలజ పాల్గొని కార్యక్రమాన్ని పరిశీలించి పర్యవేక్షించారు. ఈసందర్భంగా బి.రవీంద్ర కుమార్ మాట్లాడుతూ టిబి ముక్త్ భారత్ కార్యక్రమంలో మనమంతా భాగస్వామ్యం అయి క్షయ వ్యాధి లేని భారతదేశ నిర్మాణంలో పాల్గొన్నాలని పిలుపునిచ్చారు. బిసిజీ టీకా సురక్షితం అని, ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని, ప్రతి ఒక్కరూ తప్పకుండా టిబి టీకా వేయించుకుని క్షయ వ్యాధి నుండి విముక్తి పొందాలని ఆయన పేర్కొన్నారు. క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా వయోజనులకు బిసిజీ టీకా కార్యక్రమం ప్రతి గురువారం అన్ని సబ్ సెంటర్లలోనూ, విలేజ్ క్లీనిక్లలో వేస్తారని ఆయన తెలిపారు. ఈ టీకా పైన ఎటువంటి అపోహలు, అనుమానాలు అవసరం లేదన్నారు. బిసిజీ టీకా (ముద్ర సూది ) బిడ్డ పుట్టినప్పుడు ఈ టీకా వేయడం జరుగుతుందని, ఈ టీకా కొన్ని సంవత్సరాలు మాత్రమే క్షయ వ్యాధినుండి రక్షణ కల్పిస్తుందన్నారు. మళ్ళీ వ్యాధి సోకే అవకాశం వున్నా వారిని మొదటగా గుర్తించి వారికి టీకా ఇవ్వడం జరుగుతుందన్నారు. గడిచిన 5 సంవత్సరాలలో టిబి వచ్చి తగ్గి పోయిన వాళ్ళు తప్పకుండా టీకాలు వేయించుకోవాలన్నారు. అదే విధంగా 18 సంవత్సరాలు నిండిన వారు, పొగతాగేవారు, షుగర్ వ్యాధిగ్రస్తులు శరీర ద్రవ్యరాశి సూచిక సంఖ్య18 కన్న తక్కువ ఉన్న వారు, టిబి రోగులతో సన్నిహితంగా ఉండేవారు ఈ బిసిజీ టీకాను తప్పకుండా వేయించు కోవాలన్నారు. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే వ్యాక్సిన్ ఇచ్చే ముందు లబ్ధిదారులకు సమ్మతి పత్రం చదివి వినిపించి వారి సంతకం తీసుకోవాలన్నారు.

# పులివెందులకు ఒక బార్ మంజూరు చేయించండి!

## ముఖ్యమంత్రికి మద్యం ప్రియుల వేడుకోలు!!



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపల్ పట్టణ పరిధిలో మద్యంప్రియులకు ఒక బార్ మంజూరు చేయాలని మద్యం ప్రియులు ముఖ్యమంత్రిని వేడుకుంటున్నారు. పులివెందుల పట్టణంలో అన్ని రంగాల్లో అభి వృద్ధి చెందింది కానీ ఒక మంచి బార్ లేకపోవడంతో మద్యం ప్రియులు తాము ఎక్కడ మద్యం పుచ్చుకోవాలో తెలియక తీవ్ర ఇక్కట్లు పాలవుతున్నాను. అందువల్ల రాత్రిళ్ళు పగలు అనే తేడా లేకుండా రోడ్ల పక్కన రోడ్లమీద, ఆలయాల్లో, పాఠశాల భవనాల్లో అలాగే స్మశాన వాటి కల్లో కూడా మద్యం సేవించాల్సి వస్తుందని వారు వాపోతున్నారు. దీనివల్ల తమకు విష పురుగుల వల్ల ఇతర క్రూర మృగాల వల్ల ప్రాణహాని కలుగు తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక ఆలయాలకు వచ్చే, రోడ్లపై సంచరించే పలువురు వ్యక్తులు తమపైదాడి చేసే అవకాశాలు ఉన్నట్లు వారు తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. తమకు రక్షణ అనేది లేకుండా పోయిందని వారు పేర్కొంటున్నారు. దీనివల్ల తామ ప్రశాంతంగా మద్యం పుచ్చుకోలేకపోతున్నామని వారు పేర్కొంటున్నారు. గతంలో పులివెందులలో ఒక బార్ ఏర్పాటు కోసం పలువురు ప్రయత్నించినప్పటికీ సఫలం కాలేక పోయారు. డబ్బులు పోగొట్టుకొని వారు గమ్మున ఉన్నారు. అందువల్ల బార్ లేకపోవడం వల్ల మద్యం షాపుల వద్ద రోడ్లమీద ఆలయాల్లో , పాఠశాలల్లో ఇంకా ఇతర ప్రాంతాల్లో మద్యం సేవిస్తూ వారు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రతిపక్ష ,అధికార పక్ష నాయకులు కష్టపడి ఒక మంచి బార్ మంజూరు చేయాలని కోరుతున్నారు. ఇక మరోవైపు మద్యంప్రియులు రోడ్ల వెంబడి ఇలా పబ్లిక్ గా మద్యం సేవిస్తుంటే వారిని చూసి వారి కష్టాలను చూసి పోలీసులు కూడా చెలి ంచి కన్నీళ్లు పెట్టుకుంటు న్నారు. ఇప్పటికైనా వారికి ఒక మంచి ఒకటి కాకపోతే రెండు బార్లను మంజూరు చేయవలసిందిగా ముఖ్యమంత్రికి విన్నవించుకుంటున్నారు.

# జాతీయ కీటక జనిత వ్యాధులపై అవగాహన కార్యక్రమం

## సబ్-యూనిట్ అధికారి తక్కోలు నరసింహారెడ్డి,



బి. కోడూరు, మేజర్‌న్యూస్. బి. కోడూరులో, స్థానిక వైద్యులు, డా॥ వినీత్ కుమార్ రాజు , డా॥ ఉదయకిరణ్ రాజు,ఆధ్వర్యంలో కీటక జనిత వ్యాదులు, మరియూ ముఖ్యంగా సీసనల్ వ్యాదులు డై యేరియా, నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, రాకుండా, అనగా, మంచి నీరు కాచి చల్లార్చి వడబోసి త్రాగాలని, త్రాగు నీరు చాలా జాగ్రత్తగ వహించి త్రాగాలని ము ఖ్యంగా, పొలము పనులకు పోవువారు పొలములో వుండే నీరు త్రాగవద్దని, పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల పిల్లల పట్ల చాలా జాగ్రత్త వహించాలని, ఎవ్వరికి బేదులు (మోషన్స్ ) అయిన వెంటనే ప్రాధమిక ఆరోగ్య కేంద్రం బి. కోడూరు కు వచ్చి ట్రీట్మెంట్ తీసుకోవాలని, ఎవ్వరు నిర్లక్షము చేయవద్దని వైద్యాధికారి ప్రజలకు తెలిపారు. సిబ్బందిచే మలేరియా మాసోత్సవాలు నిర్వ హించడం జరిగినది, జాతీయ కీటక జనిత వ్యాధులపై వైద్య సిబ్బందికి ఆశా కార్యకర్తలకు, గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్ర మాన్ని టి. నరసింహా రెడ్డి, మలేరియా సబ్ యూనిట్ అధికారి, నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో, డై యేరియా, అంటువ్యాధులు,వ్యక్తి గత పరిశుభ్రత, పరి సరాల పరిశుభ్రత, దోమలార్వా నియంత్రణ, మలేరియా, ఫైలేరియా, డెం గ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, పచ్చ జ్వరము మొదలగు జబ్బుల గురిం చి ప్రజలకు అవగాహన కల్పించారు.,ప్రజలు దోమల పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని, దోమ కాటునుండి రక్షించు కోవడం కోసం దోమ తెరలు వాడా లని ఇంటి పరిసరాలు, ఇంటి బయట డ్రైనేజీ కాలువలు పరిశుభ్రము గా పెట్టుకోవాలన్నారు. చలిజ్వరం, తల నొప్పి, ఒళ్ళు నొప్పులు వున్న వారికి రక్త పు పూతలు తీసి ల్యాబ్ కు ప్రతి బుధవారం, ప్రతి శనివారం పంపాలని తెలి య జేశారు. సీ జనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వర్షాలు పడే సీసన్ మొదలయింది అని, ముఖ్యంగా, బిబి ఈ నెల జులై 01- 07-2024 నుండి 31.07.2024,వరకు డెంగ్యూ మాసోత్సవములు, 01.07.2024 నుండి 31.08.2024 వరకు, జరుగుతాయన్నారు. ,ఈ కార్యక్రమం లో సిహెచ్ఓ నాగమణి , హెల్త్ సూపెర్వైసర్, విజయలక్ష్మి, , జాన్ విలియం , స్టాఫ్ నర్స్,, సునీత, ఫార్మసిస్ట్, వెంకటేశ్వర్లు, ల్యాబ్ టెక్నీషియన్, చంద్రశేఖర్, ఎఎన్ యంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు ముఖ్యంగా మహిళలు పాల్గొన్నారు.

# గండి క్షేత్రంలో హుండీ లెక్కింపు



చక్రాయ పేట మేజర్ న్యూస్ : చక్రాయపేట మండలం శ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానము గండి క్షేత్రము,మారెళ్ళ మడక గ్రామము, శ్రీ స్వామివారి హుండీలను ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో గురువారము ఉదయం 9.00 గంటలకు లెక్కించడమైనది. ఆలయములో వున్న ఏడు (7) హుండీలను తెరచి లెక్కించగా అందులో నగదు మొత్తము రూ.23,87,867 లు నగదుగా వచ్చినది. మరియు అమెరికన్ 110 డాలర్లు, 1/2,1/4 కోవైట్ దినార్లు ఈ మొత్తము 105 రోజులకు గాను వచ్చినది. హుండీల పర్యవేక్షణ కడప దేవదాయశాఖ ఇన్ స్పెక్టర్ ఎస్. జనార్ధన్ హాజరైనారు. హుండీల లెక్కింపు బందోబస్తు నిమిత్తము ఇడుపులపాయ ఆర్ కె వ్యాలీ పోలిసు వారు మరియు ఏపిజిబి బ్యాంకు సిబ్బంది చక్రాయపేట వారు హాజరైనారు. ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# షిరిడి సాయిబాబా ఆలయంలో అన్నదానం



పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల పార్నపల్లి రోడ్డు నందు కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాలను నిర్వహించారు అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధి గాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ మొక్కలు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 70 సంవత్సరాల డిఏఈ జ్ఞాపకార్థం

## గుర్తుంచుకోవలసిన స్నేహపూర్వక మ్యాచ్



పులివెందుల, మేజర్‌న్యూస్ : డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ (డీఏఈ) ప్లాటినమ్ వేడుకల సందర్భంగా గురువారం తుమ్మలపల్లి క్రీడామైదానంలో టీఎంపీఎల్ మిల్, టీఎంపీఎల్ మైన్స్ మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సమక్షంలో డాక్టర్ ఎస్.కె. సత్పతి కుమారి. రావు మనోజ్ కుమార్ సీఎస్ గుప్తా, సర్కార్ కె. భగత్, శేఖరం బాబు, వాసుదేవ రెడ్డి యూ సి ఐ ఎల్ ఉద్యోగుల ఐక్యత ఈ మహత్తర సందర్భాన్ని పురస్కరించుకుని తమ క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించేందుకు యూ సి ఐ ఎల్ ఉద్యోగులందరూ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. గుర్తుంచుకోవలసిన వేడుకగా స్నేహపూర్వక మ్యాచ్ యూసిఐఎల్ నిర్వచించే సహృదయత జట్టు కృషికి నిదర్శనం. ఈ వెంట్ అద్భుతమైన విజయాన్ని సాధించింది, భవిష్యత్తులో ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మేము ఎదురుచూస్తున్నాము. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ మేనేజర్ నాగరాజు, మోహన్ రెడ్డి నవీన్ రెడ్డిలు రెండు టీమ్లను అభినందించారు.

# ప్రపంచ జనాభా దినోత్సవ అవగాహన ర్యాలీ



వేంపల్లె, మేజర్‌న్యూస్: తాళ్లపల్లి పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ స్వాతిసాయి ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు సిబ్బందితో నినాదాలు చేయిస్తూ ఆమె ర్యాలీ చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ ప్రపంచం మొత్తం 800 కోట్ల జనాభా ఉందని, భారత దేశం 144 కోట్ల మంది జనాభా కలిగి ఉన్నట్లు వెల్లడించారు. జనాభా ఎక్కువయ్యే కొద్ది తినేందుకు ఆహార కొరత, రోగాలు అధికమవుతాయన్నారు. అలాగే హెల్త్ ఎడ్యూకేటర్ షఫిఉన్నిషా మాట్లాడుతూ జనాభా ఎక్కువయ్యేటందుకు అనేక కారణాలు ఉన్నాయి.. వాటిలో బాల్య వివాహాలు, మూడ నమ్మకాలతో ఎక్కువ మంది పిల్లలను పుట్టించుకోవడం అన్నారు. కుటుంబ నియంత్రణ పద్దతులు, యువత అభివృద్ధి వైపు మల్లించాల్సిన అవసరం ఉందన్నారు. సిహెచ్ఓ వెంకటరత్నం, సూపర్ వైజర్లు ఫకృద్దీన్, అరుణాదేవి, వెంకటలక్ష్మి, ఏఎన్ఎం, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# పోలీసులకే వార్నింగ్

మొదటిపేజీ తరువాయి

చర్యలు చేయలేదని ఆయన ప్రశ్నించారు.ఫిర్యాదు చేసి,వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోకుంటే ప్రముఖ దినపత్రికలో వచ్చిన శీర్షిక ఆధారంగా సుమోటోగా చర్యలు తీసుకోవాలని న్యాయ స్థానాలను ఆశ్రయిస్తామని ఆయన తెలిపారు.అధికార పార్టీ రాజకీయ నాయకులకు ఒక న్యాయం,సామాన్య ప్రజలకు ఒక న్యాయం విడ్డురంగా ఉందని ఆయన తెలిపారు.ప్రొద్దుటూరు లో గల్లీకి ఒక టీడీపీ నాయకులు,వార్డు స్థాయిలో ఒక టీడీపీ ఎమ్మెల్యే గా తయారయ్యి బెదిరింపుల పర్వము మొదలు పెట్టారు.అవినీతి,అక్రమాలు, అరాచకాలు,అసాంఘిక కార్యకలాపాలు,దోపిడీ, దౌర్జన్యం,బెదిరింపులు ప్రొద్దుటూరు లేకుండా చేస్తానని సార్వత్రిక ఎన్నికల్లో శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి చెప్పారు.వీటికి భిన్నంగా తన అనుచరులు అని చెప్పుకుంటున్న వారే పోలీసులపై మరియు ఇతర సామాన్య వ్యక్తులపై భేదిరింపులకు పాల్పడుతున్నారు.మొదటగా వరదరాజుల రెడ్డి భేదిరింపులకు పాల్పడుతున్న వారిని మందలించాలని ఆయన తెలిపారు. ప్రొద్దుటూరు లో విచ్చలవిడిగా ఇసుక మాఫియా, పి డి ఎస్ రైస్ మాఫీయాను, మాట్కా, పేకాట,అరికట్టాలని, స్టోర్ డీలర్ల నుండే బ్లాక్ మార్కెట్ కు రైస్ తరలి పోతున్నాయి. అధికారులు మరియు డీలర్లతో మీటింగ్ ఏర్పాటు చేసి,రైస్ మాఫియాను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కరుణాకర్ యాదవ్ సంస్థ సభ్యులు ఓ ప్రకటన లో కోరారు.

సూర్య www.SURYAA.com
గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతన్న
సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను
కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, వి.ఎన్.పల్లి, ముద్దనూరు, కొండాపురం, దువ్వూరు, బద్వేలు రూరల్, బద్వేలు అర్బన్, గోపవరం, బి.కోడూరు.
సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468